


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

అన్నమయ్య

గురువారం | 15 మే 2025

పేజీలు 8





## గ్రామాల దాహార్తి తీర్చేందుకు

# భగీరథునిలా చమర్తి

### -సుండుపల్లి మండలంలో బోర్లను అట్టహాసంగా ప్రారంభించిన టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి -హర్షం వ్యక్తం చేసిన ప్రజలు



**సుండుపల్లి,మేజర్ న్యూస్:** సుండుపల్లి మండలం గ్రామాల దాహార్తినీ తీర్చేందుకు రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు భగీరథునిలా బోర్లను ప్రారంభించారు. బుధవారం సుండుపల్లి మండలం రెడ్డివారి పల్లి గ్రామపంచాయతీ కోణంకివారిపల్లి నాగారపమ్మ గుడిదగ్గర బోరువేసి గ్రామాలకు తాగునీరు అందించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తూ, వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చూడాలనే ఉద్దేశంతో నీటి ఇబ్బందులు లేకుండా బోర్లను వేయిస్తున్నామని, ప్రతి గ్రామంలోనూ తాగునీటి సమస్య లేకుండా చూసేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో స్థానిక నాయకుల సహకారంతో అధికారుల పర్యవేక్షణలో చర్యలు చేపడుతున్నామని, రాజకీయ కోణంలో కాకుండా అన్ని గ్రామాలకు అన్ని

మిగతా 2లో



# మత్తులో పల్లెలు చిత్తు!

### - ఇష్టారాజ్యంగా బెల్ట్ షాపులు -ఏరులా పారుతున్న మద్యం

### - అటకెక్కిన పర్యవేక్షణ -మామూళ్ల మత్తులో అధికారులు

**-24 గంటలు అందుబాటులో మద్యం**



**అన్నమయ్య జిల్లా బ్యూరో,మేజర్ న్యూస్:** పచ్చని పల్లెలు మత్తులో చిత్తవుతున్నాయి.అన్నమయ్య జిల్లాలో మద్యంషాపులు రాత్రి 10 గంటలైనా మూత పడకపోవడంతో మద్యం ప్రియులు ఆగడాలకు అంతులేకుండా పోతుంది. అంతేకాకుండా మండ లాలలోని గ్రామాలు, పల్లెల్లో బెల్ట్ షాపుల దందా జోరుగా సాగుతోంది.పల్లెలు, మారుమూల గ్రామాలు మత్తులో జోగుతున్నాయి. గ్రామాలు, పల్లెల్లో పుట్టగొడుగు ల్లా బెల్ట్ షాపులు వెలుస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా బెల్టు షాపులు ఏర్పాటుచేసి అధిక ధరలకు విక్రయిస్తున్నారు. అనేక మంది బెల్ట్ షాపుల్లో మద్యం కొనుగోలు చేసి జేబులు గుల్ల చేసుకుంటున్నారు. అప్పులుచేసి మరీ తాగడంతో కాపురాలు వీధిపాలవుతున్నాయి. పల్లెల్లో బహిరంగంగానే బెల్ట్‌షాపులు నడుస్తున్నాయి. అనుమతులు పొందిన వైన్స్‌షాపుల నుంచే వందల సంఖ్యలో మద్యం బాటిళ్లు బెల్ట్ దుకాణాలకు తరలుతున్నట్లు సమాచారం. సంబంధిత ఎక్సైజ్ శాఖ కనుసన్నలో బెల్ట్ దుకాణాల నిర్వహణకు ప్రోత్సాహం ఉందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.


మిగతా 2లో

# నకిలీ మొక్క... రైతులు మునగడం పక్కా..

### -నాసిరకం టమాట మొక్కలతో రైతులు నష్టాలపాలు...?

### -అనుమతులు లేని నర్సరీలు ఎన్నో...?

### -అధికారులు దృశ్య సారించాలంటున్న రైతులు,,,,



**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** నకిలీ మొక్క వాడితే రైతులు మునగడం పక్కా అని పలువురు రైతులు వాపోతున్నారు. ములకలచెరువు,పీటీఎం,బి.కొత్తకోట,పెద్ద మండ్యం,కురబలకోట,తంబళ్లపల్లె,మండలాల్లో టమాట నర్సరీలు చాలా ఉన్నాయి.కానీ కొన్ని నర్సరీలకు అనుమతులుండగా, మిగతా వాటికి అనుమతుల్లేవు.నర్సరీ యాజమానులు ఉద్యానశాఖ నుంచి అనుమతి పొంది, పక్కాగా రికార్డులు నమోదు చేయాలి. ఏ కంపెనీ విత్తనాలు, ఎక్కడ కొనుగోలు చేశారన్న వివరాలుండాలి. నారును విక్రయించే సమయంలో నర్సరీలో పెరుగుతున్న టమాట నారు నర్సరీ యాజమానులు రైతులకు రసీదులివ్వాలి.కొందరు యాజమానులు అనుమతు లేకుండా దర్జాగా నర్సరీలు నిర్వహిస్తూ అత్యధికంగా కోట్ల నాసిరకం మొక్కలు పెంచుతూ విక్రయిస్తున్నారు. సాధారణంగా ప్రభుత్వం అనుమతులు జారీ చేసిన కంపెనీల విత్తనాలు కొని వాటి ద్వారా మొక్కలు పెంచాలి.తంబళ్లపల్లె నియోజకవర్గంతో పాటు పక్కనే ఉన్న కర్ణాటక రాష్ట్ర రైతులు కూడా ఇక్కడ నర్సరీల నుంచే మొక్కలు కొనుగోలు చేస్తున్నారు. నకిలీ విత్తనాలు కొని నష్టపోయిన రైతులు ఆందోళనలు చేస్తే

మిగతా 2లో

సూర్య
www.suryaa.com
గురువారం
15 మే 2025

# దోమల నివారణకై జాగ్రత్త వహించండి

### -జిల్లా మలేరియా అధికారి మనోరమ



**సిద్ధవటం మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన సిద్ధవటం, ప్రభుత్వ, బాలుర ,బాలికల వసతి గృహాల్లో బుధవారం దోమల నియంత్రణ కొరకై, చేపట్టిన, ఏసీఎం, 5% ఫోకల్ స్ప్రేయింగ్ పనులను జిల్లా మలేర అధికారి మనోరమ ఆకస్మిక తనిఖీ చేపట్టి దోమల నియంత్రణ కొరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా మలేరియా అధికారి మనోరమ మాట్లాడుతూ పి కొత్తపల్లి ప్రైమరీ హెల్త్ సెంటర్ పరిధిలో ఉన్న బాలుర బాలికల వసతి గృహాల్లో చేపట్టిన స్ప్రేయింగ్ పనుల్లో భాగంగా దోమల నియంత్రణ కొరకై మలేరియా డెంగ్యూ చికెన్ గున్యా,విష జ్వరాలు విద్యార్థిని విద్యార్థులకు సోకకుండా జాగ్రత్తలు తీసుకొని దోమల నియంత్రణ కొరకై, ఏసీఎం, 5% స్ప్రేయింగ్ పిచికారి పనులు చేపడుతున్నామని దోమలు పుట్టకుండా దోమలు కుట్టకుండా నియంత్రణ కొరకై తగు చర్యలు తీసుకున్నామని, త్రాగునీటి ట్యాంకులు నెలకు రెండు దఫాలు పూర్తిగా నీటిని తొలగించి శుభ్రపరచాలని జిల్లా మలేరియా అధికారి మనోరమన్నారు ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ మలేరియా అధికారి ఇండ్ల సుబ్బరాయుడు సూపర్వైజర్లు మౌలాలి పద్మావతి, ఆరోగ్య కార్యకర్త శారద, ఆశా వర్కర్లు ఓబులమ్మ, విజయ భారతి వైద్య సిబ్బంది పాల్గొన్నారు

# వివాహిత ఆత్మహత్య



**రాజంపేట క్రైమ్, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా రాజంపేట మండలం పోలి చెరువులో దూకి బుధవారం రామ్‌నగర్‌కు చెందిన వివాహిత ఆత్మ హత చేసుకుంది.మద్యానికి బానిసైన భర్తతో భార్య నరసమ్మ (50) గొడవ పడింది.దీనితో భర్త అలిగి బయటికి వెళ్ళాడు. నరసమ్మ ఇంటి నుంచి బయటకు వెళ్లిన భర్త ఇంటికి రాడనే మనస్తాపంతో ఆత్మహత్య చేసుకుంది. పోస్ట్‌మార్టం నిమిత్తం మృతదేహం రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పట్టణ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రవేశపరీక్ష ఫలితాల విడుదల

**కేవి పల్లి మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ గురుకుల పాఠశాల, జూనియర్ మరియు డిగ్రీ కళాశాల ప్రవేశ పరీక్ష ఫలితాలను ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖామంత్రి శ్రీ నారా లోకేష్ ఫలితాలను విడుదల చేశారు. పరీక్ష రాసిన వారి అప్లికేషన్ ఐడి నెంబరు మరియు పుట్టిన తేదీని **aprs. apcfss.in** వెబ్సైట్ నందు నమోదు చేసి ఫలితాలు చూసుకోవచ్చును. కౌన్సిలింగ్ కేంద్రము కౌన్సిలింగ్ తేదీలు తర్వాత తెలియజేయబడతాయి. వీటిని కూడా వెబ్సైట్లో చూసుకోవచ్చని గ్యారంపల్లి ఆంధ్రప్రదేశ్ గురుకుల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.చెన్నకేశవులు బుధవారం తెలిపారు.

# యజమానికి చెప్పకుండా చదునైన భూమిలో గుంతలమయం చేసిన ఉపాధిహామీ



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** రైల్వేకోడూరు మండలం మైసూరువారిపల్లిలో వరికూటి నాగరాజా తనసొంత భూమిలో ఆయనకు చేప్పకుండా చదునైన భూమిని ఉపాధిహామీ పని ద్వారా గుంతలమయం చేయడం ఎంతవరకు న్యాయం. మైసూరువారిపల్లెలో ఫిల్డ్ అసిస్టెంట్ పైన తగినచర్యలు తీసుకోవాలని అధికారులును కోరిన తోట యజమాని మైసూరువారిపల్లి గ్రామవాసి వరికూటి నాగరాజా తన ఆవేదన వ్యక్తం చేశారు. రైల్వేకోడూరు మండలంలో



ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు తమ ఊర్లోని వారిని కాకుండా బయట ఊరివారి పేర్లను కూడా ఎక్కించుకొని రోజు వారి పనిదినాల్లో ఎక్కించుకుం టున్నారని ప్రతి ఒక్క గ్రామపంచా యతీలోనూ ఇదేవిధంగా జరుగు తున్నాయని మీడియా వారికి తెలి యజేయడం జరిగినది. ఇలాంటి వారిమీద పూర్తిచర్యలు తీసుకో వాలని అధికారులకు తెలుపుతున్నారు.

# మత్తులో పల్లెలు చిత్తు




**(మొదటి పేజీ తరువాయి)**గ్రామాల్లో బెల్ట్ షాపులు కొనసాగుతూ ప్రజలు మత్తులో చిత్తవుతున్నా.. నిరోధించాల్సిన సంబంధితశాఖ అధికారులు చోద్యం చూస్తున్నారని గ్రామస్తులు మండిపడుతున్నారు. కానీ అధికార యంత్రాంగం.చర్యలు తీసుకోవడంలో విఫలమవుతోంది. ఒక్కో గ్రామంలో రెండు నుంచి నాలుగు వరకు బెల్ట్ షాపులు కొనసాగుతున్నాయి.బెల్టు షాపుల్లో మద్యం బాటిళ్లను ఎమ్మార్పీ కంటే రూ.20 నుంచి రూ.30వరకు అధికంగా విక్రయిస్తున్నారు. మండలంలో ముఖ్యముగా పరిసర గ్రామాల్లో బెల్టు షాపులు ఉన్నాయని పలువురు వాపోతున్నారు. ఉన్న గ్రామాల్లోనే బెల్ట్ షాపులు అందుబాటులో ఉండటంతో ఎక్కువ ధర అయినా అక్కడే కొనుగోలు చేసి మద్యం ప్రియుల జేబులు గుల్ల చేసుకుంటున్నారు. ఇంత జరుగుతున్నా ఎక్సైజ్

అధికారులు పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వస్తున్నాయి.

**పేరుకే కిరాణ.. అమ్మేది మద్యమే..!**

అనేకమంది పేరుకు కిరాణా దుకాణాలు నిర్వహిస్తూ లోపల మాత్రం మద్యం వ్యాపారం చేస్తున్నారు. సొంత ఇళ్లలో పెద్ద ఫ్రిజుల్లో పెట్టుకొని మరీ విక్రయిస్తున్నారు. మద్యం మత్తులో ఇళ్ల మధ్యలో గొడవలు పడుతూ అర్థరాత్రి వరకు నానా రభస చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాల్సిందిగా గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# నకిలీ మొక్క... రైతులు మునగడం పక్కా...



**(మొదటి పేజీ తరువాయి)**పంచాయితీలు పెట్టి అరకొర నష్టాన్ని చెల్లించి రాజీ కుదుర్చుకుంటున్నారు.చాలా నర్సరీల్లో నిబంధనలు అమలు కావడం లేదు.టమాట సాగు రైతులకు నష్టాలే మిగుల్చుతోంది.ఏటా ఏప్రిల్ 'నుంచి టమాట సీజన్ మొదలవుతుంది. రైతులు నర్సరీల నుంచి కావాల్సిన మొక్కలు కొనుగోలు చేసి సాగు చేస్తుంటారు.నాసిరకం మొక్కలతో పెట్టుబడులు నేల పాలవుతు న్నాయి.మొక్క ఎదిగే వరకు పూత, కాత తెలియకపోవడంతో రైతుల వంద రోజుల కష్టం బూడిదలో పోసిన పన్నీరవుతోంది. గుర్తింపు, అనుమతుల్లేని నర్సరీలపై అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో ఏటా నష్టపోయే రైతుల సంఖ్య పెరుగుతోందని,ఉద్యాన, వ్యవసాయశాఖల అధికారులకు తెలిసినా పట్టించుకోలేదని రైతుల ఆరోపిస్తున్నారు. కనీసం నర్సరీలు అనుమతి పొందేలా చూడక పోగా, తనిఖీలపై దృష్టి సారించడం లేదనీ, ఏ విత్తనాలను ఎక్కడ కొన్నారు అన్న వివరాలపై ఆరా తీస్తే అప్పుడైనా రైతులకు కొంత న్యాయం జరుగుతుందని కొందరు రైతులు వాపోతున్నారు. రైతులకు పెద్దపీట వేస్తున్నామని చెబుతున్న ప్రభుత్వాలు రైతులు నిలువునా నకిలీ విత్తనాలతో మోసపోతున్న పట్టించుకునే పరిస్థితి కనిపించడం లేదు. నకిలీ విత్తనాలను రైతులకు అంటగడుతున్న నర్సరీలతోపాటు అనుమతి లేని నర్సరీలను గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటే రైతులు బాగుపడే అవకాశం ఉందని, అలా కకుండా మామూళ్ల మత్తులో అధికారులు వ్యవహరిస్తే మాత్రం రైతుల గోడు వ్యాపారస్తులతో పాటు అధికారులకు కూడా తగులుతుందని పలువు తెలియజేస్తున్నారు.

# గ్రామాల దాహార్తి తీర్చేందుకు భగీరథునిలా చమర్తి





**(మొదటి పేజీ తరువాయి)**వసతులు కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, అందుకే ఎక్కడ నీటి సమస్య ఉన్న అక్కడ సమస్య పరిష్కారానికి నిత్యం పనిచేస్తామని ఆయన తెలియజేశారు. మాటలు చెబుతూ కాలయాపన చేయడం కంటే ప్రజలకు మంచి చెయ్యడమే తమ లక్ష్యం అని,భవిష్యత్తు లో కూడా సుండుపల్లి మండలంలో అన్ని గ్రామాలకు అన్ని వసతుల కల్పనే లక్ష్యంగా పనిచేస్తామని ఆయన తెలియజేశారు.

## జి.రెడ్డివారి పల్లి గ్రామపంచాయతీలో చమర్తికి భారీ ఘన స్వాగతం

### నీటి బోర్లు మరియు మినీ గోకులాలు ప్రారంభించిన చమర్తి

బుధవారం సుండుపల్లి మండలం జి రెడ్డివారిపల్లి గ్రామపంచాయతీ కోణంకివారిపల్లె కు త్రాగునీరు మరియు కొరివి వాండ్లపల్లి మినీ గోకులం కు భూమి పూజ ప్రారంభోత్సవానికి విచ్చేసిన అన్నమయ్య జిల్లా టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు కి గ్రామంలో భారీగా బాణసంచా పేలుస్తూ భారీ ఎత్తున ఘనస్వాగతం పలికి దుశ్యాలువా కప్పి పూలమాలవేసి అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. గ్రామ మహిళలు మరియు తెలుగు తమ్ముళ్లు నాయకులు ప్రజలు భారీ ఎత్తున ఘనస్వాగతం పలకడం జరిగినది.ఈ కార్యక్రమంలో సుండుపల్లి మండల టిడిపి అధ్యక్షుడు కల్లేరెడ్డప్ప. మాజీ జెడ్పిటిసి మోహన్ బాబు నాయుడు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శివరాం నాయుడు, టిడిపి అధికార ప్రతినిధి కిరణ్ కుమార్ నాయుడు, రాయవరం సర్పంచ్ షరీఫ్, ప్రసాద్ రాజు, రమణ, చప్పిడి సుబ్బరాయుడు, ముళ్ల గురి రెడ్డయ్య, లక్ష్మీదేవి, చప్పిడి వరలక్ష్మి, కోనంకి నాగరాజా, రాజా నాయుడు, చప్పిడి రామయ్య, ఓబులేష్, నాగరాజా, రెడ్డప్ప, ఏజెంట్ రమణ, రామకృష్ణ, పొలాల రమణ, సయ్యద్ ఇమ్రాన్, సయ్యద్ షకిలా, గంగాధర్, సురేంద్ర, సయ్యద్ మున్ని, మాబున్ని, మహబూబ్ బాషా, సయ్యద్ మన్సూర్, యువ నాయకులు రమణ, పలువురు టిడిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





ఎండోమెంట్ జాబ్స్ మరోసారి అందివస్తోన్న అవకాశం....

# దేవుడి సేవలో ఉద్యోగాలు...

**దేవాలయాలు సంస్కృతికి సజీవ సాక్ష్యాలు. ఒక దేశపు జీవన ప్రతిబింబాలు. మన దేశంలోని ప్రతి దేవాలయం ఒక పాఠశాల. దేవాలయాలపై చెక్కి ఉన్న శిల్పాలు రామాయణ, మహాభారత కథలకు కొన్ని వేల ఏళ్ళ సాక్ష్యాలు. ఇలాంటి దేవాలయాల పాలనా నిర్వహణలో పనిచేసే అధికారులు ఎంతటి అదృష్టవంతులు. భగవంతుడికి భక్తుడికి అనుసంధానంగా ఉంటూ సమాజంలో దార్మికతను పెంచి పోషించే ఉద్యోగ ధర్మాన్ని ఎవరు మాత్రం కాదంటారు?**

అచ్చం ఇలాంటి అవకాశం ఆంధ్రరాష్ట్రంలో మీ ముందుకు రాబోతోంది. ఎండోమెంట్‌శాఖ కింద అంటే దేవాదాయ ధర్మాదాయ శాఖ వివిధ కేటగిరీల్లో 137 ఉద్యోగాలకు నోటిఫికేషన్ తీసుకొని రాబో తోంది. సాక్షాత్తు ముఖ్యమంత్రిగారే ఈ విషయాన్ని చెబుతూ సత్వరం భర్తీ చేయాలని ఉద్యోగాల జాబితాలో వీటని చేర్చండి అన్నారు. దీనితో ఈ ఉద్యోగాల సాధన కొరకు యువత ప్రిపరేషన్ సన్నాహాలు ప్రారంభించారు.

**ఎన్ని వేకెన్సీలు, ఏమిటి?**

డిప్యూటీ కమిషనర్ పోస్టులు 6, సహాయ కమిషనర్ (అసిస్టెంట్ కమిషనర్) పోస్టులు-5, గ్రేడ్ వన్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌లు (ఇ.ఓ.లు)-6, గ్రేడ్-3 ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పోస్టులు-104, జూనియర్ అసిస్టెంట్ పోస్టులు-16, మొత్తం కలిపి 137 ఉద్యోగాలను డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ విధానంలో భర్తీ చేస్తారు.

**భర్తీ ప్రక్రియ ఎలా ఉంటుంది?**

గతంలో 2021లో 60 గ్రేడ్-3 ఇ.ఓ. పోస్టులకు గాను వచ్చిన నోటిఫికేషన్ ప్రకారం (24/2021) స్క్రీనింగ్ టెస్ట్ జులై 24, 2022న నిర్వహించడం జరిగింది. మెయిన్స్ ఫిబ్రవరి 17, 2023న నిర్వహించారు. ఫలితాలు ఏప్రిల్ 12, 2023న ఇచ్చారు. అంటే ఎండోమెంట్ గ్రేడ్-3 ఇ.ఓ. 104 ప్రస్తుతపు పోస్టులకు గాను (మిగిలిన పోస్టుల గురించి చివరలో చెపుతాను) మొదట ప్రిలిమినరీ పరీక్ష 150 మార్కులకు గాను ఉంటుంది. ఇందులో 50 మార్కులు జనరల్ స్టడీస్ మరియు మెంటల్ ఎబిలిటి, మిగిలిన 100 మార్కులకు గాను హిందూ ఫిలాసపీ & టెంపుల్ సిస్టం సిలబస్ పై ప్రశ్నలు ఉంటాయి.

మెయిన్స్‌కి వచ్చేటప్పటికి జనరల్ స్టడీస్ & మెంటల్ ఎబిలిటీ 150 మార్కులకు మరియు హిందూ ఫిలాసఫి & టెంపుల్ సిస్టం మరో 150 మార్కులకి గాను మొత్తం 300మార్కులకి ఉంటుంది. ప్రిలిమ్స్‌లోను మెయిన్స్‌లోను నెగిటివ్ మార్కింగ్ ఉంది. ప్రతి రాంగ్ ఆన్సర్‌కి 1/3 మార్కుని కోల్పోతారు.

గత నోటిఫికేషన్ ప్రకారం పరీక్షల్లో ఓపెన్ కేటగిరి మరియు ఇ.డబ్ల్యు.ఎస్. అభ్యర్థులు 40% మరియు బాక్‌వర్డ్ క్లాస్ అభ్యర్థులు 35%, ఎస్.సి., ఎస్.టి మరియు పి.హెచ్.సి. అభ్యర్థులు 30% మార్కులు మెయిన్స్ పరీక్షలో సాధించి ఉండాలి.

**ఏజ్ ఎంతివ్వవచ్చు?**

24/2021 గత నోటిఫికేషన్ ప్రకారం 01-07-2021 నాటికి వయస్సును ఓపెన్ కేటగిరి అభ్యర్థులకు 18-42గా నిర్ణయించారు. మరి ఈ సారి ఉద్యోగార్థుల విన్నపాల మేరకు 18-44 ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. నిర్ణయం ప్రభుత్వానిదే.

ఇక రిజర్వేషన్ కేటగిరి అభ్యర్థులకి ఎస్.సి., ఎస్.టి, బి.సి. మరియు ఇ.డబ్ల్యు.ఎస్. అభ్యర్థులకు 5 సంవత్సరాలు, ఫిజికల్లీ ఛాలెంజ్డ్ పర్సన్స్‌కి 10 సంవత్సరాలు ఏజ్ రిలాక్సేషన్ ఇచ్చారు. ఈ ఏజ్‌ల వారికి ఇప్పుడు కూడా ఇదే ఉండవచ్చు. ఇంకా ఎక్స్ సర్వీస్‌మెనకి 3 సంవత్సరాలు, ఎస్.సి. వారికి 3 సంవత్సరాలు, ఎ.పి. స్టేట్ ఎంప్లాయిస్‌కి 5 సంవత్సరాలు.

**దేవాదాయ ధర్మాదాయ శాఖ వివిధ కేటగిరీల్లో 137 ఆఫీసర్ ఉద్యోగాలకు నోటిఫికేషన్ తీసుకొని రాబోతోంది. భగవంతుడికి భక్తుడికి అనుసంధానంగా ఉంటూ, దేవుని సేవలో తరిస్తూ, సమాజంలో దార్మికతను పెంచి పోషించే ఉద్యోగం పొందటం నిజంగా అదృష్టమే కదా.. మరెందుకు ఆలస్యం వెంటనే ప్రిపరేషన్ ప్రారంభించండి..**



**ఎవరు అప్లయి చేయాలి? :**

తప్పనిసరిగా డిగ్రీ విద్యార్హతగా నిర్ణయించారు. అయితే ఇవి హిందూ దేవాదాయ శాఖలోని ఉద్యోగాలు కనుక దరఖాస్తు చేసుకొనే అభ్యర్థులు తప్పనిసరిగా హిందు మతానికి చెంది హిందు మతాన్ని ఆచరిస్తూ ఉండాలి.( Candidates shall profess Hindu Religion as per Sub Section (4) Selection 29 of the A.P. Charitable and Hindu Religion Institutions and Endowment Act 30/87).

**జీతం :**

గత నోటిఫికేషన్‌లో ఇచ్చినట్లుగా ఎండోమెంట్ గ్రేడ్-3 ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌కి పే స్కేలు 16,400 నుండి 49,870 రూపాయలు వరకు ఉన్నది.

**ప్రిలిమ్స్ కమ్ మెయిన్స్ కాకుండా...**

ఎండోమెంట్ ఎగ్జాం సిలబస్ ప్రిలిమ్స్‌కి మరియు మెయిన్స్‌కి ఒకటే ఉన్నది. వేరే లేదు. కనుక ప్రిలిమ్స్ కమ్ మెయిన్స్‌కి బదులుగా ఒక పరీక్ష 300 మార్కులుకు పెడితే బాగుంటుంది. ప్రిలిమ్స మెయిన్స్ అంటూ విపరీతమయిన కాలహరణం జరుగు తున్నది. కనుక ఒకటీ పరీక్ష జనరల్ స్టడీస్ 150 మార్కులు మరియు హిందూ ఫిలాసఫీ టెంపుల్ సిస్టం 150మార్కులకి పెడితే బాగుంటుంది. ప్రిలిమ్స్ వల్ల ఉద్యోగార్థులను వడపోసే బదులు, అదేదో ఒకే ఎగ్జాంలో ప్రతిభ కల వారిని ఎంపిక చేసుకొని ఉద్యోగాలు ఇవ్వవచ్చును. ఒకసారి ప్రభుత్వం ఈ విన్నపాన్ని గమనించవలసినదిగా కోరుకుంటున్నాను.

**గ్రేడ్-3 ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (ఇ.ఓ) విధులు :** దేవాలయపు పరిపాలనాధికారులలో గ్రేడ్-3 ఇ.ఓ. పాత్ర చాలా ముఖ్యమైనది.

ఎ) హిందూ దేవాలయాల, ఇతర ధార్మిక సంస్థల నిర్వహణ

బి) దేవాలయాలు మరియు ఇతర ధార్మిక సంస్థల ఆస్తులను కాపాడడం, కబ్జాకి గురికాకుండా చూసుకోవడం.

సి) సరియగు ఆదాయ వ్యయాల నిర్వహణ.

డి) దేవాలయాల అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనల తయారీ.

ఇ) ధార్మిక సంస్థల మధ్య వివాదాల పరిష్కారానికి కృషి

ఎఫ్) కార్పస్ ఫండ్ నిర్వహణ, ఇందులోంచి సరియగు రీతిలో ఖర్చు చేయడం మరియు సిబ్బంది జీత భత్యాలు.

**నెగిటివ్ థాట్స్‌కి వెళ్ళకండి...**

జీవితంలో ఫ్రస్టేషన్ అనేది ఏదో ఒక దశలో అందరికీ ఉంటుంది. అంతమాత్రం చేత జీవితం అయిపోదు. ఒకదాని వెంబడి మరొకటి అవకాశాలు వస్తూనే ఉంటాయి. ముందు మైండ్ సెట్ మార్చండి. మీరు నెగిటివ్ అప్రోచ్‌లో ఉన్నంతవరకు జాబ్ రాదు. సోషల్ మీడియా సమాచారాన్ని తగ్గించుకొని ప్రిపరేషన్ సబ్జెక్ట్ సమాచారాన్ని పెంచుకోండి. సరే గ్రూప్-2 మిస్ అయింది. మరో పక్క కోర్టులో జాబ్స్‌కి నోటిఫికేషన్ వెలువడింది. ఇంకో పక్క డిఎస్సీ పదహారు వేల ఉద్యోగాలకి పరీక్షలు జరగబోతున్నాయి. ఇంతలోనే ప్రభుత్వం అందించిన మరో తీపి కబురు ఎండోమెంట్ ఉద్యోగాలు. ఏదో ఒక అపర్చ్యునిటీ వస్తూనే ఉంటుంది. వీటికి లాంగ్‌టర్మ్ కూర్చోవాలి. మన వాళ్ళకి ఎలా ఉంటుందంటే రాయగానే జాబులు రావాలి. వస్తాయి గానీ నీ వద్ద సబ్జెక్ట్ సత్తా ఏది..? పేపర్ ఎలా ఇచ్చినా రాసే కెపాసిటీ ఏది..? జాబ్ లు మా జోన్‌లో మూడే ఉన్నాయి అని ఒకరు, లేదు రెండే ఉన్నాయని మరొకరు మీనమేషాలు లెక్కిస్తూ కూర్చుంటారు. ఆ నోటిఫికేషన్‌లేమో రైలు బండి లాగా వస్తాయి. ప్రతిభావంతులను పికప్ చేసుకుంటాయి, వెళ్ళిపోతాయి. మనం మాత్రం రైల్వే ప్లాట్‌ఫాం మీదే ఉండిపోతాం. రైలు ఎక్కము. కారణం నెగిటివ్ ఆలోచనలు, నెగిటివ్ సమూహాలతో స్నేహాలు, నెగిటివ్ మైండ్ నిండా నింపుకోవడం. మీరు సరే, మరి జాబ్ కొడుతున్నవాళ్ళకి అదృష్టం కొంత శాతం మాత్రమే. కనుక కష్టపడండి, కూర్చోండి-చదవండి-మంచి మెంటర్‌ల క్లాసులు తీసుకోండి, ఉపయోగించు కోండి - జాబ్ కొట్టండి.



హిస్టరీ రఫీసార్
అసిస్టెంట్ ప్రొఫెసర్
సెల్: 9848827238

**ప్రిలిమ్స్, మెయిన్స్ సిలబస్**

ప్రిలిమ్స్ , మెయిన్స్ సిలబస్ ఒకటే. కాకపోతే మార్కుల వెయిటేజ్ మారుతోంది. ప్రిలిమ్స్‌లో ఒక పేపర్ ఉంది. మెయిన్స్‌లో రెండు పేపర్లుంటాయి.

**పేపర్ -1**

**1. జనరల్ స్టడీస్**
(ప్రిలిమ్స్ 50 మార్కులు), (మెయిన్స్ 150 మార్కులు)

1. ది నేషనల్, ఇంటర్‌నేషనల్, లోకల్ కరంట్ ఎఫైర్స్
2. జనరల్ సైన్స్ & టెక్నాలజీ
3. ఆధునిక భారతదేశ చరిత్రతో పాటు ఆధునిక ఆంధ్రదేశ చరిత్ర
4. ఇండియన్ పాలిటీ మరియు గవర్నెన్స్
5. ఎకనమిక్ డెవలప్‌మెంట్ ఇండియా & ఎ.పి.
6. ఫిజికల్ జాగ్రఫీ మరియు ఇండియా, ఎ.పి. జాగ్రఫి
7. డిజాస్టర్ మేనేజ్‌మెంట్
8. సస్టైన్ డెవలప్‌మెంట్ & పర్యావరణం
9. లాజికల్ రీజనింగ్, ఎనలైటికల్ ఎబిలిటి & డాటా ఇంటర్‌ప్రిటేషన్
10.డేటా ఎనాలసిస్
11.బైఫర్‌కేషన్ ఆఫ్ ఎ.పి. యాక్ట్ 2014

**పేపర్ -2**

**2.హిందూ ఫిలాసఫీ మరియు టెంపుల్ సిస్టం**
(ప్రిలిమ్స్ 100 మార్కులు, మెయిన్స్ 150 మార్కులు
ఇందులో

1) పూర్తిగా రామాయణం (బేసిక్ నాలెడ్జ్)
2) పూర్తిగా మహాభారతం (బేసిక్ నాలెడ్జ్)
3) పూర్తిగా భాగవతం (బేసిక్ నాలెడ్జ్)
4) పురాణాలు
5) ఆగమశాస్త్రం
6) హిందూ పండగలు
7) పూర్తిగా వేద సాహిత్యం
8) హిందూ తాత్విక చింతన (శైవం శాఖలు), (వైష్ణవం శాఖలు), శంకరాచార్య, రామానుజాచార్య, మధ్వాచార్య, బసవేశ్వర.
9) హిందూ ఫామిలీ - దత్తత - సమాజం. వారసులు.
10) దేవాలయపు ఆదాయం, నిధులు (సెక్షన్ 57, 30/87 ఎండోమెంట్ చట్టం)
11) గ్రేడ్-3 ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ విధులు (సెక్షన్ 29) ఎ.పి. ఎండోమెంట్ చట్టం 30/87
12) భూ రికార్డుల ప్రాథమిక పరిజ్ఞానం ముఖ్యంగా ఎండోమెంట్ భూముల రికార్డుల రక్షణ సెక్షన్ 75 నుండి 86 (చట్టం 30/87)

# ఇకనైనా సత్ప్రవర్తనతో మెలగండి

పాత ఎర్ర చందనం కేసుల్లోని నిందితులకు కౌన్సిలింగ్ - సిద్దవటం రేంజర్ బి కళావతి



**సిద్దవటం మేజర్ న్యూస్ :** ఎర్రచందనం అక్రమ రవాణాకు సంబంధించిన పాత కేసుల్లో నిందితులకు మార్గదర్శకం ఇవ్వడానికి సిద్దవటం అటవీశాఖ ఒక సానుకూల ప్రయత్నానికి శ్రీకారం చుట్టింది. సిద్దవటం అటవీశాఖ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌన్సిలింగ్ సమావేశంలో రేంజర్ బి.కళావతి పాల్గొన్నారు. ఇకనైనా సత్ప్రవర్తనతో మెలగాలని పాత ఎర్ర చందనం కేసుల్లోని నిందితులకు సూచించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కడప జిల్లా డిఎఫ్ఓ వినీత్ కుమార్ ఆదేశాల మేరకు పాత కేసుల్లోని ముద్దాయిలకు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగిందన్నారు. డబ్బులకు ఆశపడి, ప్రలోభాలకు గురై మళ్ళీ నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రపంచంలోనే అత్యంత విలువైన ఎర్రచందనాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఎర్ర చందనం అక్రమ రవాణాకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించమని హెచ్చరించారు. ఇటీవల ఎర్రచందనం కేసుల్లోని పలు తీర్పుల్లో తిరుపతి ఎర్రచందనం ప్రత్యేక కోర్టు జడ్జి ముద్దాయిలకు జైలు శిక్ష లతో పాటుగా భారీ జరిమానాలు విధించారని ఆమె గుర్తు చేశారు. అటవీ చట్టాలు ఎంత కఠినంగా ఉన్నాయో, ఎర్ర చందనం స్మగిలింగ్ ఎంత తీవ్రమైనా నేరమో జడ్జి విధించే శిక్షలను బట్టి అర్ధమవుతుందన్నారు. యువతకు ఎర్రచందనం స్మగ్లింగ్ కు పాల్పడిన వారిపై తీసుకునే చర్యలు, విధించే శిక్ష లు, పర్యావరణానికి కలిగే నష్టం వంటి విషయాలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఎర్రచందనానికి సంబందించిన ఏదయినా సమాచారం ఉంటే తమకు తెలపాలని, సమాచారం ఇచ్చే వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని రేంజర్ తెలిపారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన వైయస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** హైదరాబాదులో ఉదయం హైదరాబాద్ నగరంలోని గచ్చిబౌలి సంధ్య కన్వెన్షన్ నందు జరిగిన మాజీ శాసనసభ్యులు కొండూరు ప్రభావతమ్మ మనవడు, ఎంపీపీ కొండూరు విజయరెడ్డి కుమారుడు విష్ణు సంకేత్ మరియు కాటసాని సులోచన , ప్రసాద్ రెడ్డి పుత్రిక రాగిణి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన వైఎస్ఆర్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు , మరియు అన్నమయ్య వైఎస్ఆర్సిపి యూత్ అధ్యక్షులు యలగచర్ల శివ ప్రసాద్ రెడ్డి చిట్వేల్ మండలం వై ఎస్ ఆర్ సి పి సోషల్ మీడియా కన్వీనర్ కంబాయగారి కోటేశ్వర్ రెడ్డి,పంజంసందీప్‌రెడ్డి,ధ్వజరెడ్డి పెనగలూరు మండలం వైఎస్ ఆర్సీపీ నాయకులు యువకులుజడ్చర్లశాసన సభ్యులు అనిరుధ్ రెడ్డి ,కర్నూలు జిల్లా బనగానపల్లి మాజీ శాసన సభ్యులుకాటసానిరామిరెడ్డికుమారుడు కాటసానిఓబులురెడ్డితదితరులుపాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది..



# శ్రీశ్రీ ఆరెమ్మ తల్లి దర్శించుకున్న ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి

**సుండుపల్లి మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన సుండుపల్లి లోనీ పరమటి దిక్కున వెలిసిన శ్రీఆరెమ్మ అమ్మ వారి తిరునాళ్ళ ఉత్సవాలలో భాగంగా ఆరెమ్మ తల్లి ప్రత్యేక పూజల లో రాజంపేట నియోజక వర్గ ఎమ్మెల్యే ఆకేపాటి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త ఆరం రెడ్డి ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి ని ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అర్చనలు చేయించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి హరికృష్ణ అయ్యర్ ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి కుటుంబ గోత్ర నామాలతో అర్చనలు చేసి హారతి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ పూజ కార్యక్రమంలో మండల మాజీ ఏపీ టూరిజం డైరెక్టర్ అజంతమ్మ,నాయకులు అజయ్ రెడ్డి,రామ స్వామి రెడ్డి, అరుణ్ నాగిరెడ్డి,సర్పంచ్ రామ జయచంద్ర, రవి ప్రకాష్ రెడ్డి ,జేఏసీ కన్వీనర్ రెహమాన్ ఖాన్, శేఖర్ రెడ్డి , ఎంపీటీసీ నాగేశ్వరరావు, ఎంపిటిసి నాగరాజ,శివశంకర్,మనోహర్,ముద్దం నాగయ్య, మధుసూదన్ రెడ్డి,మాజి ఎంపీటీసీ నాగయ్య, మహిళా అధ్యక్షులు రెడ్డమ్మ, రాయవరం డీలర్ సుబ్బయ్య, ఓంకార్, రెహమాన్ ఖాన్,అబ్దుల్లా,తెదేపా రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షులు భగవాన్ సహాయ రెడ్డి, రెడ్డెం పల్లెకు చెందిన రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# కడప జిల్లా డిసిసిబి చైర్మన్ సూర్యనారాయణ రెడ్డికి సన్మానం



**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** కడప జిల్లా డిసిసిబి చైర్మన్ సూర్యనారాయణ రెడ్డికి బుధవారం ఉదయం అట్లూరు మండలం కుంభగిరి గ్రామంలో శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి నూతన విగ్రహ ప్రతిష్టకు వచ్చిన చైర్మన్ ను మర్యాదపూర్వకంగా కలిసి సాలవాతో సత్కరించి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేసిన మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శనివారపు మోహన్ రెడ్డి, మండల క్లస్టర్ ఇన్చార్జి, దారపునేని దశరథ రామానాయుడు (దశ) చైర్మన్‌ను కలిసి, పలు విషయాలపై చర్చిం చినట్లు వారు తెలియజేశారు ఈ కార్యక్ర మంలో శనివారపు సునీల్ రెడ్డి, సుబ్బారెడ్డి, రామ్మూర్తి రెడ్డి, పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# పెద్దిరెడ్డి కుటుంబంపై పగ పట్టిన చంద్రబాబు

▪ రాజకీయంగా ఎదురించలేక రాజకీయం కుట్ర చేస్తున్న చంద్రబాబు ▪ నిప్పుకు చెదలు పట్టదు పెద్దిరెడ్డి కుటుంబం తప్పు చేయదు ▪ రాష్ట్ర వైఎస్ఆర్‌సిపి బీసీ సెల్ అధికార ప్రతినిధి విజయభాస్కర్

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** పెద్దిరెడ్డి కుటుంబం పై పగబట్టిన చంద్రబాబు నాయుడు రాజకీయంగా ఎదురుకోలేక తప్పుడు కేసులతో ఏదో విధంగా వారిని ఇబ్బంది పెట్టాలని చంద్రబాబు నాయుడు కుట్రలు చేస్తున్నాడని రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్ పేర్కొన్నారు. బుధవారం నాడు జిల్లా వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు కుట్రలో భాగంగా పవన్ కళ్యాణ్ ను పావులా వాడుతున్నాడు తల తోక తెలియని పవన్ కళ్యాణ్‌తో పద్మవ్యూహం నడుపుతున్న చంద్రబాబు మొదటినుంచి పెద్దిరెడ్డి కుటుంబం పై నాగుపాము వలె పగ పట్టిన చంద్రబాబు రైతుల దగ్గర డబ్బులు ఇచ్చి అన్ని సరిచూసి సర్వేర్ దగ్గర కొలతలు వేయించి సబ్ రిజిస్టర్ కార్యాలయంలో రిజిస్టర్ చేయించుకొనిన భూములపై చంద్రబాబు తన అనుకూల పత్రికల్లో టీవీలలో తప్పుడు ప్రచారాలు చేయిస్తూ పెద్దిరెడ్డి కుటుంబంపై నిందలు మోపుతూ తప్పుడు కేసులు బరాయిస్తున్నాడన్నారు. అదేవిధంగా లిక్కర్ స్కాంకు




పెద్దిరెడ్డి కుటుంబానికి ఎటువంటి సంబంధం లేకపోయినా కేవలం వారి మీద ఉన్న పగతో ఏ విధంగా అయినా పెద్దిరెడ్డి కుటుంబాన్ని ఇబ్బందులకు గురిచేసి ఇబ్బంది పెట్టాలని పగ పట్టిన చంద్రబాబు లిక్కర్ స్కామ్ అని ఒక బూటకపు కేసు కట్టి ఆ కేసులో రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిధున్ రెడ్డిని ముద్దాయిగా చేర్చి విచారణ పేరుతో అరెస్టు చేసి ఇబ్బందులకు గురిచేసి జైలు పాలు చేయాలన్నదే చంద్రబాబు కుట్ర అన్నారు. చంద్రబాబుకు మొదటి నుంచి స్కాములు చేయడం మోసాలు చేయడం వెన్నతో పెట్టిన విద్య అందరూ కూడా చంద్రబాబు లాగే స్కాములు చేస్తారు కుట్రలు చేస్తారు అని చంద్రబాబు నమ్ముతాడు ఎందుకంటే తన దొంగ అయితే పొరుగును నమ్మదని అదేవిధంగా మొదటి దొంగ చంద్రబాబు నాయుడు తన దొంగ కాబట్టి ఇతరుల పైన తప్పుడు నిందలు వేస్తూ దొంగను చేయాలన్నదే చంద్రబాబు నైజం అన్నారు. నిజం నిప్పులాంటిది పెద్దిరెడ్డి కుటుంబం తప్పు చేయదు తప్పును ప్రోత్సహించదన్నారు. వారు ఏదైనా కూడా రాయల్ గా చేయడం వాళ్ళకు అలవాటు భారత దేశంలో కొన్ని రాష్ట్రాలలో వాళ్లకు వ్యాపార సంబంధాలు ఉన్నాయి. వ్యాపార సామ్రాజ్యంలో వాళ్ళు ఎదుగుతున్నారని వాళ్ళ ఎదుగుదలను ఓర్వలేక ఏవిధంగా అయినా కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేయాలన్నదే చంద్రబాబు నైజం. పెద్దిరెడ్డి కుటుంబం ప్రజల మన్ననలను పొందిన నాయకులు ప్రజలతో మమేకమై అనునిత్యం ప్రజా సమస్యలపై పోరాటం చేసే నాయకులు అటువంటివారిని ఇబ్బందులకు గురి చేయాలను కోవడం చంద్రబాబు నాయుడు మూర్ఖత్వపు ఆలోచన. నిప్పుకు చెదలు పట్టదు పెద్దిరెడ్డి కుటుంబం తప్పు చేయదు చంద్రబాబు నాయుడు ఆకాశాన్ని చూసి ఉమ్ముకుంటే తలనొత్తినే పడుతుంది పెద్దిరెడ్డి కుటుంబం పై పడదు కనుక ఇకనైనా కుట్ర కృతంత్రాల రాజకీయాలు మానుకొని ప్రజల మన్నులు పొందే రాజకీయం చేస్తే భవిష్యత్తులో కుప్పంలో అయినా వారికి స్థానం ఉంటుందన్నారు. లేకపోతే ఆంధ్రరాష్ట్రంలో ఎక్కడి నుంచైనా గాని వారు ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిచే పరిస్థితి ఉండదు. ప్రజలు తగిన గుణ పాఠం చెబుతారు భవిష్యత్తులో చంద్రబాబు నాయుడుకి 2024లో ఈవీఎం తో తన పార్టీని నిలబెట్టుకున్నారు ఈసారి కూడా ఈవీఎంతో ముఖ్యమంత్రి కావాలని ఆలోచన ఉంది ఏమో ఈసారి ప్రజలు ఈవీఎంలు కూడా బద్దలు కొట్టి చంద్రబాబు నాయుడుకి గుణపాఠం చెప్పడానికి ప్రజలు సంసిద్ధమవుతున్నారు. సూపర్ సిక్స్ హామీలను పక్కనపెట్టి కేవలం డైవర్షన్ పాలిటిక్స్‌తో కాలం గడుపుతున్నారు. ఇకనైనా ప్రజలకు సూపర్ సిక్స్ హామీలు నెరవేర్చకపోతే తెలుగుదేశంపార్టీ ఎమ్మెల్యేలు ఎంపీలు వార్డులలో గ్రామాల్లోప్రజలు తిరగనివ్వరు మిమ్మల్ని అని వైఎస్ఆర్సిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్ చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు ఈశ్వర్ ప్రసాద్. అనిల్. పాల్గొన్నారు.

## రెవిన్యూ కార్యాలయాన్ని అకస్మిక తనిఖీ : రికార్డులు పరిశీలన

– సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్






**సుండుపల్లి మేజర్‌న్యూస్ :** సుండుపల్లి మండల ఎమ్మార్వో కార్యాలయాన్ని అన్నమయ్య జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అనంతరం సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ వందనంలో వచ్చిన అర్జీలను నిర్ణయత సమయంలో పూర్తి చేయాలని, అలాగే మండల రెవెన్యూ అధికారులతో సమావేశమై మండల వ్యాప్తంగా దీర్ఘకాలంగా ఉన్న రెవెన్యూ సమస్యలను త్వరతరగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. అనంతరం మండల రెవెన్యూ కార్యాలయానికి వచ్చిన బాధ్యతుల అప్లికేషన్లో పరిశీలించి వెంటనే పరిష్కార మార్గం చూపాలని ఎమ్మార్వో దైవ దినానికి సూచించారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ గిరిజన గురుకుల పాఠశాలను సందర్శించి గురుకుల పాఠశాల స్థల వివరాలు గురించి ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో సుండుపల్లి ఎమ్మార్వో దైవాధీనం, డిప్యూటీ తహసిల్దార్, ఆర్ఐ శ్రీనివాసులు నాయక్,మండల సర్వేర్, వీఆర్వోలు, గ్రామ సర్వేలు , వీఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.

## సీబీఎస్సీ ఫలితాలలో ప్రభంజనం సృష్టించిన విశ్వం విద్యార్థులు

– విద్యార్థులు,ఉపాధ్యాయులను ప్రశంసించిన చైర్మన్ ఎం.ప్రభాకర్ రెడ్డి







**కురబలకోట,మేజర్‌న్యూస్ :** కురబలకోట మండలం,అంగళ్లుకు సమీపంలో ఉన్న విశ్వం సీబీఎస్సీ స్కూల్ విద్యార్థులు మంగళవారం విడుదలైన సీబీఎస్ఈ ఫలితాలలో మెరిశి తమ విజయపరంపరను కొనసాగించారు.ఈ సంవత్సరం విశ్వం స్కూల్ సీబీఎస్సీ తరపున పదవ తరగతి మూడవ బ్యాచ్ విద్యార్థులు మరియు 12వ తరగతి మొదటి బ్యాచ్ విద్యార్థులు,మార్చిలో జరిగిన పరీక్షలలో 100% ఉత్తీర్ణత సాధించారు.పదవ తరగతి ఫలితాలలో లాస్య రెడ్డి 480/500 స్కూల్ టాపరుగా నిలిచి మరియు తెలుగు సబ్జెక్టులో నూటికి నూరు మార్కులు సాధించి,తన ప్రతిభను చూపించింది.12వ తరగతి ఫలితాల్లో నుహా ముబారక్ 475/500 మార్కులు సాధించి, విశ్వం స్కూల్లో మొదటి ర్యాంకు సాధించి మరియు ఇన్ఫర్మేటిక్ ప్రాక్టీసెస్ సబ్జెక్టులలో నూటికి నూరు మార్కులు సాధించి,తన అసాధారణ ప్రతిభ చూపింది.విశ్వం సీబీఎస్సీ పాఠశాల 10వ తరగతి మరియు 12వ తరగతిలలో 100% ఉత్తీర్ణత సాధించి,మదనపల్లి సీబీఎస్సీ స్కూల్స్ అన్నింటిలో మొదటి స్థానంలో నిలిచింది.పదవ తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత పరంపరను కొనసాగిస్తూ మరియు 12వ తరగతి మొదటి బ్యాచ్ లో 100% ఉత్తీర్ణత సాధించినందుకు విశ్వం చైర్మన్ ఎం.ప్రభాకర్ రెడ్డి విద్యార్థులను,ప్రిన్సిపల్ డాక్టర్ జె.రోజ్లిన్ ప్రియ వారి అధ్యాపక బృందాన్ని అభినందించారు. ప్రిన్సిపల్ డాక్టర్ జె.రోజ్లిన్ ప్రియ మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభ పట్ల మేము గర్విస్తున్నాము వారి కృషి పట్టుదల ఫలించాయన్నారు.ఈ ఫలితాలు ఉపాధ్యాయుల అంకితభావానికి మరియు నాణ్యమైన విద్య బోధిస్తున్నామని చెప్పుటకు నిదర్శనమని తెలియజేశారు.ఈ అత్యుత్తమ ఫలితాలలో విశ్వం సీబీఎస్సీ స్కూల్ మదనపల్లి టౌన్ లో అగ్రగామిగా నిలిచింది.ఈ ఫలితాలలో మెరుగైన ప్రతిభ చూపి,ఈ అసాధారణ విజయాన్ని అందించిన విద్యార్థులకు,వారి తల్లిదండ్రులకు మరియు విద్యార్థులకు బోధించిన ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థులకు అతి ఉత్తమమైన విద్యను బోధించి,వారి నైపుణ్యాలను వెలికి తీసి,వారిని క్రమశిక్షణతో మంచి ప్రయోజకులు చేయడంలో విశ్వం సీబీఎస్సీ స్కూల్ ముందు ఉంటుందని తెలియజేశారు.

## ఒంటిమిట్ట చెరువు చైర్మన్ పాటూరు గంగిరెడ్డికి మంత్రుల చేతి మీదుగా ఘనంగా సన్మానం




**ఒంటిమిట్ట, మేజర్ న్యూస్ :** ఒంటిమిట్ట చెరువు ఆయకట్టు చైర్మన్ ఒంటిమిట్ట బిజెపి మాజీ అధ్యక్షుడుపాటూరు గంగిరెడ్డి కి బిజెపి పార్టీ ఆధ్వర్యంలో బుధవారం విజయవాడలో మంత్రుల చేతుల మీదుగా ఘనంగా సన్మానం జరిగింది ఈ సన్మానం బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి రాష్ట్రమంత్రి సత్య కుమార్ ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి బిజెపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు చేతుల మీదుగా ఈ సన్మానం జరిగింది. ఈ సందర్భంగా గంగిరెడ్డి మాట్లాడుతూ బీజేపీ పార్టీ ద్వారా తనకు సన్మానం జరగడం చాలా సంతోషకరమన్నారు సోమశిల నుండి ఒంటిమిట్ట చెరువుకు శ్రీరామ ఎత్తిపోతల పథకం ద్వారా గతంలో చేసిన పైపులైను పనులు నాసిరకం కారణంగా ఒంటిమిట్ట చెరువుకు నీరు అందడం లేదని ఆరోపించారు ఒంటిమిట్ట చెరువు పైపులైన్ పనులు పునరుద్ధరించడానికి నిధులు మంజూరు చేయాలని మంత్రులకు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్ జి పాల్గొన్నారు.

## మిట్స్ కళాశాలలో పాజిటివ్ థింకింగుపై అతిథి ఉపన్యాసం

– ముఖ్యఅతిథిగా హాజరైన సైకాలజిస్ట్ అతిక్ అహమ్మద్

**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం వారు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం కోసం “పాజిటివ్ థింకింగ్ శక్తి” అనే అంశంపై బుధవారం అతిథి ఉపన్యాసాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల పూర్వ విద్యార్థి ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ సభ్యుడు,ప్రముఖ న్యాయవాది మరియు సైకాలజిస్ట్ అయిన అతిక్ అహమ్మద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాజిటివ్ థింకింగ్ అనేది మన జీవితాన్ని మార్చే గొప్ప ఆయుధమని,ప్రతికూల పరిస్థితులను కూడా సానుకూల దృష్టితో చూడగలిగితే విజయం సులభమవుతుందన్నారు.విద్యార్థులు తమ లక్ష్యాలను సాధించాలంటే ధైర్యంగా ముందుకు సాగాలని, విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డాక్టర్ రూపశ్రీ ఓజా మరియు డాక్టర్ ముత్తు లక్ష్మణం రిజ్వాన్ పాల్గొన్నారు.



# వైసిపి నాయకులు,కార్యకర్తలు అధైర్యపడాల్సిన పనిలేదు

– 2029లో మరోసారి జగన్మోహన్ రెడ్డి సీఎం కావడం ఖాయం – వైసీపి నియోజకవర్గం సమన్వయకర్త ఎస్.నిస్సార్ అహ్మద్





**రామసముద్రం,మేజర్‌న్యూస్ :** రామసముద్రం మండలంలో గ్రామస్థాయి నుంచి పార్టీ మరింత బలోపేతానికి కృషి చేయాలని,రాబోయే ఎన్నికలలో మదనపల్లెలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలని మదనపల్లె వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పేర్కొన్నారు.రామసముద్రం మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ సభ్యుల అభినందన సభ రామ సముద్రం టిటిడి కల్యాణ మండపంలో జరిగింది.ఈ సమావేశానికి మదనపల్లె వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్,మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం వాల్మీకుల ఆరాధ్య దైవం వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు.వాల్మీకి విగ్రహం నుండి వైసిపి శ్రేణులతో కలిసి టిటిడి కల్యాణ మండపం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.నూతన పార్టీ కార్యవర్గ సభ్యులతో కలిసి కేక్ కట్ చేశారు.నిస్సార్ అహమ్మద్ చేతుల మీదుగా నూతన కమిటీ సభ్యులకు ఘనంగా సన్మానించారు. మదనపల్లె నియోజకవర్గం రామసముద్రం మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ నాయకులను సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పూలమాలలు వేసి,పూల బోకేలు అందించి దుశ్శాలువతో సన్మానించారు.ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ పార్టీ కోసం నిరంతరం కష్టపడే రామసముద్రం మండల నాయకులు కష్ట సమయంలో పార్టీని అంటిపెట్టుకుని వున్నారని వారికి ఏ ఇబ్బంది వచ్చినా వెంటనే స్పందించి అండగా ఉంటానని హామి ఇచ్చారు.నియోజకవర్గంలో రామసముద్రం మండలం వైసిపి కంచుకోట అన్నారు. ప్రతి కార్యకర్తను పార్టీ అధి నాయకత్వం గుర్తుపెట్టుకొని గౌరవం ఇస్తుందన్నారు.చాలా మందికి పార్టీ పదవులు ఇవ్వడం జరిగిందని,త్వరలోనే మరికొంత మందికి పదవులు వస్తాయని స్పష్టం చేశారు.కూటమి ప్రభుత్వంలో కార్యకర్తలను ఇబ్బందులు పెడుతు న్నారని,అయిన ఎంతో ఓపికతో పార్టీ కోసం పని చేసే ప్రతిఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.ఇదే సహనం, ఓపికతో పార్టీ బలోపేతం చేయడానికి,పార్టీ వెన్నంటి నడపాలని కోరారు. నియోజకవర్గంలో పార్టీ బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని,మళ్ళీ జగన్మోహన్ రెడ్డిని సిఎం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా రామసముద్రం మండల నాయకులు మాట్లాడుతూ కమిటీలలో స్థానం కల్పించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి,మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,రాజంపేట పార్లమెంటు సభ్యులు పివి. మిథున్ రెడ్డి,మదనపల్లె నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్, మాజీ ఎమ్మెల్యే దేశాయ్ తిప్పారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డి,పార్టీ పెద్దలకు తన నియామకం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.తమకు అప్పగించిన పదవులకు న్యాయం చేస్తామని ప్రకటిం చారు. మదనపల్లె నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తామని, నిస్సార్ అహమ్మదును ఎమ్మెల్యే చేస్తామని,జగన్మోహన్ రెడ్డిని మళ్ళీ సిఎం చేసే వరకు విశ్రమించబోమని వారు ప్రకటించారు.ఈ సమావేశంలో కేశవరెడ్డి, సిహెచ్. రామ చంద్రారెడ్డి,భాస్కర్ గౌడ్,గెవెన్న, కృష్ణారెడ్డి, సుబ్బా రెడ్డి, రమణారెడ్డి,మస్తాన్,రామసముద్రం మండలానికి వైసిపినాయకులు,కార్యకర్తలుపెద్దసంఖ్యలో హాజరయ్యారు.

## టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులుగా మహేష్, శివకృష్ణ..



**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె, పరసతోపుపంచాయతీల టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులుగా మహేష్, శివకృష్ణలు ఏకగ్రీవం అయినట్లుమండలపార్టీ అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి తెలిపారు. బుధవారం టిడిపి గ్రామ కమిటీ ఎన్నికలలోభాగంగాతంబళ్లపల్లెకు ఉపాధ్యక్షుడుగా లోకేష్ రెడ్డి, కార్యదర్శిగా రామాంజులు, పరసుతోపు పంచాయతీ ఉపాధ్యక్షుడిగా సామిరెడ్డి, కార్యదర్శిగా శ్రీనివాసులు రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు పార్టీ పదవులురావడానికిసహకరించిన తంబళ్లపల్లె ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి మరియు టిడిపి నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతూ మా పంచాయతీలలో తెలుగు దేశం పార్టీ పటిష్టతకు కృషి చేస్తామని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం పార్టీ బలోపేతం చేసి తమ అభ్యర్థులను గెలిపించుకోవడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. నాయకులు నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపి పార్టీకి పూర్వ వైభవం తీసుకురావడానికి కృషి చేయాలని సూచించారు. ఈ గ్రామ కమిటీ ఎన్నికలో క్లస్టర్ ఇంచార్జ్ బేరి శ్రీనివాసులు, ,సిద్ధమ్మ, మాజీ జెడ్పిటిసి రామచంద్ర,మండలఉపాధ్యక్షుడు కృష్ణమూర్తి నాయుడు,ఉత్తమ రెడ్డి, సోమశేఖర్, సుధాకర్ రెడ్డి, రామలింగారెడ్డి, మ్యూజికల్ శివ, బోయపల్లి శివ, ఆదిరెడ్డి, మాదారపు చంద్రశేఖర్, కాలా నారాయణ, వీరభద్ర, మధు, శివరాం, జగదీష్, ధన శేఖర్, సుబ్రహ్మణ్యం, పీర్లమాబు, దళిత నాయకుడు రెడ్డప్ప, ఐసుల కిట్ట, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## డాక్టర్ పసుపులేటి హరిప్రసాదుకు శుభాకాంక్షలు వెల్లువ

– శాలువాతో ఘనంగా సన్మానించిన శ్రీరామ రామాంజనేయులు





**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మనుగా నియమితులైన జనసేన రాష్ట్ర పీఏసీ సభ్యులు,ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాదుకి శుభాకాంక్షలు వెల్లువెత్తాయి.బుధవారం రాజంపేట పార్లమెంట్ సమన్వయకర్త అతికారి కృష్ణ,చిత్తూరు జిల్లా ఉపాధ్యక్షులు బత్తిన మధు బాబు,మదనపల్లి జనసేన పార్టీ నాయకులు శ్రీరామ రామాంజనేయులు ఆయనకు పుష్పగుచ్ఛాలు శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా శ్రీరామ రామాంజనేయులు మాట్లాడుతూ జనసేన పార్టీ అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తున్న డాక్టర్ హరిప్రసాద్ కష్టానికి తగిన ప్రతిఫలం లభించిందన్నారు.రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పదవికి వన్నె తీసుకొస్తారని కొని యాడారు.భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. మదనపల్లి, రాజం పేట, పుంగనూరు నియోజకవర్గాల నాయకులు,కార్యకర్తలు,జనసైనికులు పాల్గొన్నారు.

## భక్తుల కొంగు బంగారం కొత్తపురమ్మ తల్లి

అట్టహాసంగా ప్రారంభమైన అమ్మవారి జాతర

**సంబేపల్లి, మేజర్‌న్యూస్ :** దుద్యాల గ్రామ దేవత కొత్తపురమ్మ తల్లి తమ కోర్కెలు తీర్చి చల్లగా కాపాడాలంటూ భక్తులుఅమ్మవారి జాతర ప్రారంభించారు. గ్రామ కట్టువార్డులు నిబంధనల ప్రకారం ప్రతి ఏడాది అమ్మవారి జాతర అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుంది. బుధవారం జాతర సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేపట్టారు. ఉదయం పుట్ట బంగారం తెచ్చి అమ్మవారికి పూజలు నిర్వహించారు హెూమాలు చేపట్టారు మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో అమ్మవారి జీవిత చరిత్రను ఆసాధులు భక్తులకు వినిపించారు అనంతరం అమ్మవారికి సిద్దల పూజలు నిర్వహించారు సంతానం లేని మహిళలు ఆలయం ముందు వరపడి సిద్ధల ప్రసాదం భుజిస్తే పిల్లలు కలుగుతారని నమ్మకం బుధవారం రాత్రి అమ్మవారి దర్శనం కోసం వివిధ ప్రాంతాల నుంచి అశేష జనం వాహిని హాజరవుతారు భక్తిశ్రద్ధలతో



అమ్మవారిని పూజిస్తారు అనంతరం భక్తులు కట్టిన చాందిని బండ్లతో ఆలయ ప్రాంగణం కోలాహలన్నీ తలపిస్తుంది. అనంతరం గురువారం అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కలు తీర్చుకోవాలన్నారు గురువారం రాత్రి అమ్మవారికల్లు పాటు కార్యక్రమంతో అమ్మవారి జాతర ముగియనున్నది.



# దోబీఘూట్ బోయకొండ గంగమ్మ ఆలయంలో ఘనంగా ఉబ్బదేవర్లు

– ముఖ్యఅతిథిగా హాజరైన ముసలికుంట నాగయ్య – భక్తులు,ప్రజలకు అన్నవితరణ

**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని అమ్మచెరువుమిట్ట దోబీ ఘాట్ నందు గల బోయకొండ గంగమ్మ ఆలయంలో ఉబ్బదేవర్లు జాతర భక్తిశ్రద్దలతో జరుపుకున్నారు.బోయకొండ గంగమ్మ ఆలయ కమిటి అధ్యక్షులు కె.వెంకటరమణ ఆధ్వర్యంలో బుధవారం జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రజక సంఘాల సమైఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు,టిడిపి బిసి సెల్ మదనపల్లి నియోజకవర్గం అధ్యక్షులు ముసలికుంట నాగయ్య హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయనకు ఆలయ కమిటి తరపున భక్తులతో కలసి అధ్యక్షులు కె.వెంకటరమణ శాలువ,పూలమాలతో సన్మానించారు.అనంతరం నాగయ్య మాట్లాడుతూ గడిచిన 30 ఏళ్లుగా ప్రతిఏటా అమ్మ చెరువు దోబీ ఘాట్ నందు గల బోయకొండ గంగమ్మ ఆలయంలో ఉబ్బ దేవర్లు జాతర భక్తిశ్రద్దలతో నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు.అమ్మవారి చల్లని చూపుతోసకాలంలోమంచివర్షాలు కురిసి పాడి పంటలతో ప్రతి రైతు పచ్చగా,ప్రజలు సంతోషంగా ఉండాలని ప్రార్థించినట్లు పేర్కొన్నారు.అలాగే అమ్మచెరువు దోబీ ఘాట్ అభివృద్ధికి ఎమ్మెల్యే షాజహాన్ బాషా సహకారంతో అభివృద్ధి జరుగుతోందని అలాగే వర్క్ షెడ్డుతోపాటు కదిరి రోడ్డు నుండి ఆలయం వరకు రోడ్డు,దోబీ ఘాట్ లో బోరు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం భక్తులకుఅన్నప్రసాద వితరణ చేశామని పేర్కొన్నారు. ఆలయ కమిటీ అధ్యక్షులు కె.వెంకటరమణ మాట్లాడుతూ



ఆలయంలో అమ్మవారి ఆశీస్సులతో ప్రతిఏటా ఉబ్బ దేవర్లు జాతర ఘనంగా నిర్వహించడం జరుగుతోందని చెప్పారు.అమ్మవారిని వరం అడిగితె,పిల్లలు లేని వారికి సంతానం కలుగు తుందనే భక్తులు విశ్వాసమని పేర్కొన్నారు.దాతలు,భక్తులు ఆలయ అభివృద్ధికి సహాయ, సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం పెద్దఎత్తున అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో ఎ.చంద్ర,ఎ.వేమ నారాయణ,చిన్నక్క, రవి,వరలక్ష్మి ,హేమావతి, మంగమ్మ, ఈశ్వరమ్మ ,రెడ్డి శేఖర్, ఆంజనేయులు,సరోజమ్మతోపాటు భక్తులు,ప్రజలు పాల్గొన్నారు.

## త్రాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు

– పంచాయతీ కార్యదర్శి నాగ సుబ్బారెడ్డి



**ఒంటిమిట్ట ,మేజర్‌న్యూస్ :** ఒంటిమిట్ట మండలం కొత్త మాధవరం పంచాయతీలో త్రాగునీటి సమస్య తలెత్త కుండా అన్ని చర్యలు చేపడుతున్నామని పంచాయతీ కార్యదర్శి నాగ సుబ్బారెడ్డి కి తెలియజేశారు కొత్త మాధవరం వద్ద పిడబ్ల్యూఎస్ మోటార్ కు నీటి శాతం తగ్గడంతో వాటికి అదనంగా నాలుగు పైపు లను మోటార్ల వేయించడం జరిగిందని వారు తెలియజేశారు నది నుండి వచ్చే త్రాగు నీరు మోటర్ ఐ ప్రెషర్ వలన పలుచోట్ల పైప్ లైన్ పగిలిపోవడం జరిగిందని అక్కడ కూడా మరమ్మతులు చేశామని పంచాయతీలో త్రాగునీరు సమస్యలు లేకుండా చేసామన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం

– ఇరువురికి తీవ్రగాయాలు

**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందగా,మరో ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడిన సంఘటన చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే మంగళవారం రాత్రి 9 గంటల సమయంలో కస్తూరిబాయ్ స్కూల్ నుండి సుమారు ఒక కిలోమీటర్ దూరంలో మదనపల్లి పోయే మార్గంలో చంద్రగిరి శివారెడ్డి జామతోట దగ్గర ఒక బొలెరో పికప్ అందులో చిన్న దూడలు వేసుకుని బీ.కొత్తకోట వైపు నుండి మదనపల్లి వైపు వెళుతుండగా పల్సర్ ద్విచక్ర వాహనం నడుపుకుంటూ వస్తున్న ఉరవకొండకు చెందిన వంశీకృష్ణ బొలెరో పికప్ ఢీకొనడంతో ద్విచక్ర వాహనంలో ప్రయాణిస్తున్న వంశీకృష్ణ అక్కడకక్కడే మృతి చెందాడు.ఈ ప్రమాదంలో బొలెరో పికప్ కూడా ప్రక్కకి పడిపోయింది.అందులోని డ్రైవరు మరియు డ్రైవర్ పక్కన కూర్చున్న రంగసముద్రానికి చెందిన గాలేటి అనే వ్యక్తికి తీవ్ర రక్తగాయాలయ్యాయి.సమాచారం అందుకున్నబి.కొత్తకోటపోలీసువారు ప్రమాద స్థలానికి చేరుకొని సదరు వంశీకృష్ణ మృత



దేహాన్నిమదనపల్లి ప్రభుత్వాసుపత్రికి ప్రైవేటు అంబులెన్సులు తరలించారు. గాయాలైన ఇద్దరు వ్యక్తులను చికిత్స నిమిత్తం మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి వారి బంధువులు కారులోతరలించారు.ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు.

## నూతన గృహప్రవేశానికి హాజరైన మాజీ మంత్రి పెద్దిరెడ్డి

– ఘనస్వాగతం వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్

**రామసముద్రం,మేజర్‌న్యూస్ :** మదనపల్లె నియోజకవర్గం,రామసముద్రం మండలం,వ ాలేనత్తం పంచాయతీ కొండూరులో కృష్ణారెడ్డి నూతన గృహప్రవేశ కార్యక్రమానికి మాజీ మంత్రి,పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితో కలిసి మదనపల్లె నియో జకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వ యకర్త నిస్సార్ అహమ్మద్ పాల్గొన్నారు. వైసిపి నాయకులు కృష్ణారెడ్డి ఆత్మీయ ఆహ్వానం మేరకు పెద్దాయన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా కార్యకర్తలు, నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. గృహప్రవేశ కార్యక్రమం సందర్భంగా విచ్చేసిన నాయకులను పెద్దాయన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పల కరించి,యోగక్షేమాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి పెద్దిరెడ్డి మాట్లాడుతూ హామీలు అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం చేతులెత్తేసిందన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, వైకాపా బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలని సూచిం చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డి,చిత్తూరు మాజీ ఎంపి రెడ్డెప్ప,భాస్కర్ గౌడ్,సిహెచ్ రామచంద్రారెడ్డి, సుబ్బారెడ్డి, నందకిషోర్ రెడ్డి,రమణారెడ్డి, ఇమ్రాన్, గెవెన్న, చిప్పిలి మల్లికార్జున రెడ్డి,కౌన్సిలర్ ఈశ్వర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## స్కూల్ అసిస్టెంట్లను ప్రైమరీ స్కూళ్లకి పంపడం సరికాదు

– ఆపస్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.బాలాజీ డిమాండ్

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** పాఠశాల విద్యాశాఖ విడుదల చేసిన జీవో 19లో మిగులు స్కూల్ అసిస్టెంట్లను మోడల్ ప్రైమరీ స్కూల్ హెచ్‌ఎంలుగా కన్వర్షన్ చేయడం జరిగిందని స్కూల్ అసిస్టెంట్లకు పైస్థాయి ప్రమోషన్లు ఇవ్వాలి కానీ ఈ రకంగా డీమోషన్ కల్పించడం ఏమాత్రం సరికాదని,ఈ నిర్ణయం ఉపసంహరించుకుని సమాంతరంగా తెలుగు మీడియంని కొనసాగిస్తూ,విద్యార్థుల సంఖ్య 45 దాటితే రెండవ సెక్షనుగా పరిగణించి ఆ తర్వాత ప్రతి 30 మందికి మరొక సెక్షన్ కేటాయిస్తూ మిగులు స్కూల్ అసిస్టెంట్లను హైస్కూల్స్,యూపీ స్కూళ్లకు మాత్రమే కేటాయించాలని,మోడల్ ప్రైమరీ స్కూల్ హెచ్‌ఎంలుగా ఎస్.జి.టిలకు పిఎస్ హెచ్‌ఎంలుగా ప్రమోషన్లు ఇచ్చి భర్తీ చేయాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఆపస్) రాష్ట్ర అధ్యక్షులు శవన్నగారి బాలాజీ డిమాండ్ చేశారు. బుధవారం మదనపల్లె పట్టణంలోని స్థానిక ఆపస్ కార్యాలయంలో ఆపస్ జిల్లా అధ్యక్షులు నరసింహులు అధ్యక్షతన అన్నమయ్య జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు బదిలీలు, ప్రమోషన్లు, రిఅపోర్షన్ సీనియార్టీ లిస్టులు,వెబ్ కౌన్సిలింగ్ తదితర విషయాలపై ఉపాధ్యాయులకు నిర్వహించిన అవగాహన కార్యక్ర మంలో రాష్ట్ర అధ్యక్షులు ఎస్.బాలాజీ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా ఎస్.బాలాజీ మాట్లాడుతూ 19 జీవోలో తొమ్మిది రకాల పాఠశాలలు చూపడం జరిగిందని,ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులను కేటాయించడం అసంబద్ధంగా ఉందని,ప్రతి ప్రాథ మిక పాఠశాలకు కనీసం ఇద్దరూ ఉపాధ్యాయులు ఉండే విధంగా ప్రతి 20 మందికి ఒక ఎస్జీటీను కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అనంతరం జిల్లా అధ్యక్షులు నరసింహులు




మాట్లాడుతూ ప్రాథమికోన్నత పాఠశాలల్లో కూడా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు తగినంత స్కూల్ అసిస్టెంట్ పోస్టులను కేటాయించాలని డిమాండ్ చేశారు.నూతనంగా విడుదల చేసిన లీప్ యాప్ లోనే బదిలీలకు దరఖాస్తు చేసుకోవడం వెబ్ ఆప్షన్లు ఇవ్వడం అవకాశం కల్పించాలన్నారు.జిల్లా ప్రధాన కార్యదర్శి రమణారెడ్డి మాట్లాడుతూ ఏళ్ల తరబడి పెండింగులో ఉన్న ఏకీకృత సర్వీస్ రూల్స్ అమలకు ప్రత్యేక సబ్ కమిటీ ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించి అన్ని కేడర్లకు ప్రమోషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.253 జీవోను రద్దు చేసి టీచర్లకు జూనియర్ లెక్చరర్లుగా ప్రమోషన్లుఇవ్వాలని కోరారు.రేషనలైజేషన్ పాయింట్లు కేటాయింపులో రెండుసార్లు వరుసగా రేషనలైజేషనుకి గురైన టీచర్లకు,ప్రమోషన్లపై వెళ్లి ప్రస్తుతం రేషన్లైజేషన్ అవుతున్న టీచర్లకు ప్రత్యేకంగా ఆదరణ పాయింట్లు కేటాయించాలని కోరారు.ఎస్.జి.టిలకు మ్యానువల్ కౌన్సిలింగ్ నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆపస్ రాష్ట్ర మీడియాఇంచార్జ్ రెడ్డి రాజేశ్వరి,జిల్లా కార్యదర్శి రెడ్డి శేఖర్,నాయకులు సిద్ధారెడ్డి,రమణ, కొండారెడ్డి,గిరీష్,గోపాలకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్ష కేంద్రాలను పరిశీలించిన కడప ఆర్‌జేడి ఏ శ్రీనివాసులు

**పీలేరు మేజర్‌న్యూస్ :** ఇంటర్మీడియట్ డిపార్ట్మెంట్ కడప ఆర్.జే.డి ఏ.శ్రీనివాసులు బుధవారం పీలేరు పట్టణంలోని ప్రభుత్వ బాలుర బాలికల జూనియర్ కళాశాలలలో ఏర్పాటు చేసిన ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు-2025 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన పరీక్ష కేంద్రాలలో జరిగిన ఏర్పాట్లను విపులంగా పరిశీలించారు. కేంద్రాలలో ఉన్న సదుపాయాలు, విద్యార్థులకు అందించాల్సిన మౌలిక సౌకర్యాలు, ప్రశాంతమైన పరీక్ష వాతావరణం తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. పరీక్షల నిర్వహణ పట్ల ఆర్‌జేడి శ్రీనివాసులు సంతృప్తిని వ్యక్తం చేశారు. పరీక్షల సజావుగా నిర్వహణకు కృషి చేస్తున్న అధికారులను అభినందించారు.అలాగే, పరీక్షల నిర్వహణలో మరింత నిబద్ధతతో వ్యవహరించాలని, నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని సూపరింటెండెంట్లకు మరియు ఇతర సిబ్బందికి పలు సూచనలు చేశారు. విద్యార్థులు ఎటువంటి ఒత్తిడికి లోనుకాకుండాప్రశాంతవాతావరణంలో పరీక్షలు రాయేందుకు అవసరమైనఅన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ తనిఖీలో ఎగ్జామినేషన్ చీఫ్ బి.రెడ్డప్ప, డిస్ట్రిక్ట్ ఎగ్జామినేషన్ కమిటీ సభ్యుడు నాగ సురేష్, సిట్టింగ్ స్క్వాడ్ సభ్యుడు భాస్కర్, డిపార్ట్మెంటల్ అధికారులు వెంకటరమణ, బాలకృష్ణ, మహిళా పోలీస్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# వీరబల్లిలో ప్లాస్టిక్ నిషేధం జరిగేది ఏప్పుడో ?

### పట్టణంలో జోరుగా ఉపయోగంలో ఉన్న నిషేధిత ప్లాస్టిక్ కవర్లు



వీరబల్లి,మేజర్‌న్యూస్ : ప్లాస్టిక్ నివారణ జరిగేది,ఎప్పుడో? పర్యావరణం పరిరక్షణకు అత్యంత ప్రమాదకరమైన ప్లాస్టిక్ కవర్లు తీర్చిదిద్దుతామన్న అధికారుల మాటలు ఉత్త ప్రకటనలకే పరిమిత మయ్యాయని పలువురు విమర్శిస్తున్నారు. గత మూడు నెలల నుండి పట్టణంలో ప్లాస్టిక్ ను నిషేధిస్తామని చెప్పి అధికారులు పలు ప్రకటనలు పత్రిక సమావేశాల ద్వారా ప్లాస్టిక్ విక్రయ దారులకు హెచ్చరికలు జారీచేసినప్పటికీ నేటికీ ప్లాస్టిక్ నివారణకు మాత్రం ఎటు వంటి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని పర్యావరణ ప్రేమికులు వాపోతున్నా రు.పర్యావరణానికి అత్యంత హానికరంగా తయారైన ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధించడం లోకేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందుతున్నారని పర్యావరణ ప్రేమికులు ఆరోపిస్తు న్నారు. రాష్ట్రంలో అనేక రాజకీయ పార్టీల సారధ్యంలో ప్రభుత్వాలు అధికారంలోకి నిషేధిత ప్లాస్టిక్ వలన డ్రైనేజీ వ్యవస్థకు తీవ్ర ఇబ్బందులు " ప్లాస్టిక్ రహిత పట్టణం.. ప్రకటనలకే పరిమితమైన అధికారులు వస్తున్నాయి. కానీ ప్లాస్టిక్ నిషేధం అమలు చేయడంలో మాత్రం అందరికీ ఒకే బాట వైఫల్యం. ప్రపంచవ్యాప్తంగా గ్లోబల్ వార్మింగ్లో భాగంగా పలు రకాల నిర్దేశిత సాంద్రత కలిగిన ప్లాస్టిక్ కవర్ల ను తప్పనిసరిగా నిషేధించాలని తీర్మానించడం జరిగింది. దీంతో గడిచిన 11 సంవత్సరాలుగా మన రాష్ట్రంలో నిర్దేశిత ప్లాస్టిక్ కవర్లను నిషేధిస్తూ అమలు చేయడం జరుగుతుంది. అయితే క్షేత్రస్థాయిలో నిషేధిత ప్లాస్టిక్ కవర్లు వినియోగాన్ని అరికట్టడంలో ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయి. నిషేధిత ప్లాస్టిక్ కవర్ల విక్రయాలను అరికట్టడంలో స్థానిక అధి కారులు వైఫల్యం చెందు తున్నట్లు అనేక విమర్శలు వస్తున్నా యి. అధికారులు వ్యాపారస్తులతో సమావేశం ఏర్పాటు చేసి నిషేధిత ప్లాస్టిక్ కవర్లను విక్ర యించరాదని తెలుప తూ సూచనలు చేయడం, అధికారులు దుకాణాలపై దాడులు నిర్వహించి నిషేధిత ప్లాస్టిక్ కవర్లను స్వాధీనం చేసుకొని వ్యాపా రస్తులపై జరిమా నాలు వేయడం పరిపాటిగా మారిపోయింది. నిషేధిత ప్లాస్టిక్ కవర్లు ఎక్కడపడితే అక్కడ పడవేయడంతో భూగర్భ జలాలకు తీవ్రముప్పు వాటిల్లుతుంది. పశువులు ప్లాస్టిక్ కవర్లను తినడంతో అవి పొట్టలో పేరుకుపోయి తీవ్ర అనారోగ్యాలకు గురై మరణిస్తున్న సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ప్లాస్టిక్ కవర్ల వలన డ్రైనేజీ వ్యవస్థకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ప్లాస్టిక్ కవర్లు డ్రైనేజీ కాలువల్లో పడేయడంతో డ్రైనేజీ నీరు



ప్రవహించేందుక 3 అడ్డంకి గా మారి, రోడ్లపై మురికి నీరు పారుతూ ఉండడం నిత్యం గమనిస్తూనే ఉన్నాం. దీని ద్వారా ప్రజలకు అంటు వ్యాధులు ప్రజలే అవకాశం ఉందని వైద్య నిపుణులు వ్యక్తం చేస్తున్నారు. భూగర్భ జలాల పర్యవేక్షణకు ప్రజలు, పశువుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని నిషేధిత ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని పూర్తిస్థాయిలోనిషేధంఅమలుచేయగలిగితే బాగుంటుం దనిపట్టణప్రజలుఅధికారులనుకోరుతున్నారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు చేపట్టి నిషేధిత ప్లాస్టిక్ను పూర్తి స్థాయిలో నిషేధించడంలో చొరవ తీసుకుని పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం మంజూరు



**పుల్లంపేట, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేసి, ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందిస్తోంది.ఈ నేపథ్యం లో అన్నమయ్య జిల్లాలోని పుల్లంపేట మండలానికి చెందిన ఇద్దరు లబ్ధిదా రులకు మొత్తంగా రూ.2,76,054 ఆర్థిక సహాయం మంజూరైంది.కవేటి బ్రహ్మయ్య , వత్తలూరు పంచాయతీ, తిరుమలయ్య గారి పల్లి (గ్రా.), పుల్లంపేట మండలం – రూ.2,46,054/, (చెక్కు నెం: 275868, సిద్దవటం రితేష్ , వత్తలూరు (గ్రా.), పుల్లంపేట –రూ.30,000(చెక్కు నెం: 278610, ఈ చెక్కులను బాధితుల నివాసానికే వెళ్లి పంపిణి చేసిన ప్రభుత్వ విప్, రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మరియు రైల్వే కోడూరు టీడీపీ పార్టీ ఇంచార్జ్ , కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి తనయుడు ముక్కా సాయి వికాస్ రెడ్డి అనంతరం స్వయంగా బాధిత కుటుంబాలను పరామర్శించిడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ఆరోగ్య పథకాలతో అనేక పేద కుటుంబాలు ఉపశమనం పొందుతున్నాయి. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అందే ఈ మద్దతు ప్రజల పట్ల కూటమి ప్రభుత్వంకు ఉన్న నిబద్ధతకు ప్రతీక అని పేర్కొన్నారు.యువ నేత ముక్కా సాయి వికాస్ రెడ్డి మాట్లాడుతూప్రజలకు అవసరమైన సమయంలో అండగా ఉండటం మా బాధ్యత. బాధితులు త్వరగాకోలుకొనికుటుంబంతోకలిసి సుఖంగా జీవించా లని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాం అన్నారు.ఈ కార్యక్రమంలోకూటమి నేతలు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు



## వైభవంగా శ్రీ రేణుక ఎల్లమాంబ కళ్యాణ మహోత్సవం

**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** మండలంలోని మాచుపల్లి గ్రామంలో వెలసిన శ్రీ రేణుక ఎల్లమాంబ కళ్యాణం బుధవారం సాయంత్రం వైభవో పేతంగా జరిగింది శ్రీ రేణుక ఎల్లమాంబ తిరుణాల సందర్భంగా బుధవారం సాయంత్రం చెన్నూరు మండలం శేషన్న గారి పల్లె గ్రామానికి చెందిన అనుగోలు చిన్న ఎల్లయ్య కుమారులు అనుగోలు మల్లికార్జున, ఎల్లప్రసాద్‌ల ఆధ్వర్యంలో శ్రీ జగజ్జీని శ్రీ రేణుక ఎల్లమాంబ సమేత జమదగ్ని మహారాజు ఉత్సవ మూర్తులకు కళ్యాణ మహోత్సవము జరిపించారు అమ్మవారి కళ్యాణ మహోత్సవంలో భాగంగా అమ్మవారికి గణపతి పూజ, పుణ్యాహవాచనం , యజ్ఞోప విధారణ కంకణ ధార, జిలకర బెల్లం, మాంగల్య ధారణ, ముత్యాల తలంబ్రాలు వంటి పూజ కార్యక్రమాలను నిర్వహించి వేద పండితులు రంగ సముద్ర మల్లికార్జున శర్మ,, ప్రదీప్ శర్మలు వేదమంత్రాల మధ్య మంగళ వాయిద్యాలతో అమ్మవారి కళ్యాణం జరిగింది అనంతరం ఉత్సవ విగ్రహాలను గ్రామోత్సవం జరిపారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు భక్తులు పాల్గొన్నారు



## ప్రకృతి వ్యవసాయంపై అవగాహన ర్యాలీ

**సిద్ధవటం మేజర్ న్యూస్ :** మండలంలోని,టక్కోలి రైతు సేవ కేంద్రంలో ఖరీఫ్, కార్యచరణ ప్రణాళిక 2025లో భాగంగా గ్రామస్థాయిలో ప్రకృతి వ్యవసాయం గురించి అవగాహన కల్పించి అనంతరం ఖాజీ పల్లె గ్రామంలో బుధవారం ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించేందుకు దండోరా వేయిస్తూ ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా బుధవారం కూటమినేత మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం పై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడునిరంతరంరైతులపక్షానఉన్నారని గ్రామస్థాయిలో వ్యవసాయంపై అవగాహన కల్పించడం రైతులపై కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని ఆదర్శ రైతులు, సుబ్బారెడ్డి, వెంకటసుబ్బారెడ్డి అనే రైతులకు ఘనంగా సత్కరించడం చాలా సంతోషకరమని కూటమి నేత జగన్ అన్నారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు





## విలేఖరులు కావలెను

18 సంవత్సరాలుగా వార్తా ప్రపంచంలో నికార్సైన వార్తలకు వేదికగా నిలిచిన నేటి దినపత్రిక సూర్య పత్రికలో అన్నమయ్య జిల్లాలో ఈ క్రింది మండలాలకు విలేకరులు కావలెను.

నిమ్మనపల్లి, పెద్దమండ్యాం, పీటీఎం, ములకలచెరువు, గుర్రంకొండ, వాయల్పాడు, ఓబులవారిపల్లి, రైల్వే కోడూరు క్రైమ్, మరియు రాయచోటి నియోజకవర్గం లో అన్ని మండలాలకు ఆసక్తి ఉన్న విలేకరులు కావలెను.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్

8897594213, 9515583664